# కాళేశ్వరంపై రాజకీయ కుట్ర

- ఎన్నికల్లో లబ్ధి కోసం కాంగ్రెస్ పాకులాట
- బరాజ్‌లలో సాంకేతిక సమస్యలు సహజం
- ఇంజినీర్ల పేరిట పలువురు అసత్య ప్రచారం
- సమాజాన్ని పక్కదోవ పట్టించే యత్నం
- జలవనరుల అభివృద్ధి సంస్థ చైర్మన్ వీ ప్రకాశ్



హైదరాబాద్, నవంబర్ 5 (నమస్తే తెలంగాణ): మేడిగడ్డ బరాజ్ ఘటనను సాకుగా చూపెడుతూ మొత్తం కాళేశ్వరం ప్రాజెక్టుపైనే రాజకీయ కుట్రలు పన్నుతున్నారని, ఎన్నికల్లో లబ్ధి కోసమే కాంగ్రెస్, బీజేపీ రాద్ధాంతం చేస్తున్నాయని తెలంగాణ జలవనరుల అభివృద్ధి సంస్థ చైర్మన్ వీ ప్రకాశ్ మండిపడ్డారు. భారీ డ్యామ్‌ల నిర్మాణాల్లో పని చేసిన అనుభవం, కనీస అవగాహన లేని కొందరు ఇంజినీర్లు రాజకీయ పార్టీలతో చేరి అసత్య ప్రచారాలు చేస్తూ, తెలంగాణ సమాజాన్ని పక్కదోవ పట్టించే యత్నం చేస్తున్నారని నిప్పులు చెరిగారు. ప్రాజెక్టులు, బరాజ్‌లలో ప్రమాదాలు అత్యంత సహజమని, ప్రపంచవ్యాప్తంగా గతంలో ఇలాంటి ఘటనలు అనేకము న్నాయని వివరించారు. ఆదివారం ఓ చానల్ నిర్వహించిన ఇంటర్వ్యూలో వీ ప్రకాశ్ మాట్లాడారు. బరాజ్ కుంగుబాటుపై సాగుతున్న ప్రచారాలను తీవ్రంగా ఖండించారు. ఉమ్మడి రాష్ట్రంలో కుట్రపూరితంగా గోదావరిపై బరాజ్‌లు, ప్రాజెక్టులు కట్టకుండా తెలంగాణను ఎండబెట్టారని, కాళేశ్వరం ప్రాజెక్టుతోపాటు తెలంగాణ సర్కారు అనేక నిర్మాణాలను చేపట్టిందని, నీళ్లను మళ్లించి బీళ్లకు అందిస్తున్నదని వివరించారు.

**మన ప్రాజెక్టులపై ఆంధ్ర ఏజెంట్ల కుట్రలు..**

తెలంగాణ ప్రాజెక్టులపై ఆంధ్ర ఏజెంట్లు కుట్రలు పన్నుతున్నారని, వాటిని ఏకారణంగానైనా నిర్వీర్యం చేసేందుకు యత్నిస్తున్నారని వీ ప్రకాశ్ ధ్వజమెత్తారు. కనీస అవగాహన లేని తెలంగాణ బీజేపీ, కాంగ్రెస్ నాయకులు ఆంధ్ర ఏజెంట్ల కుట్రలో భాగమవుతున్నారని దుయ్యబట్టారు. దేశంలోనే అత్యంత వేగంగా వరదలు సంభవించే నదుల్లో గోదావరి ఒకటని, నదీగర్భం మార్పులకు లోనవుతుంటుందని వెల్లడించారు. సమగ్ర అధ్యయనం చేస్తే తప్ప కారణాలను తెలుసుకోలేమని, ఎన్‌డీఎస్‌ఏ అవేవీ చేయకుండా కేవలం ఉపరితల పరిశీలన ద్వారా నివేదిక ఇవ్వడం దుర్మార్గమని అన్నారు. ప్రాజెక్టుకు సంబంధించి డిజైన్లను ఆమోదించింది కేంద్రమేనని, నాణ్యాతను, నిర్మాణాన్ని ఎన్నో సందర్భాల్లో ప్రశంసించిందని గుర్తుచేశారు. ఎన్‌డీఎస్‌ఏ నివేదికను అడ్డంపెట్టుకుని ప్రజాప్రయోజనార్థం నిర్మించిన ప్రాజెక్టులపై రాజకీయపార్టీలు సైతం విమర్శలకు దిగడం సిగ్గుచేటన్నారు. కాళేశ్వరం ప్రాజెక్టుకు, బరాజ్‌లకు ఎలాంటి ఢోకా లేదని, పునరుద్ధరించి యథావిధిగా యావత్ తెలంగాణకు జలఫలాలను అందిస్తుందని స్పష్టంచేశారు.

## మేమూ తెలంగాణోళ్లమే

మొదటిపేజీ తరువాయి...

స్పేస్ కూడా అవసరం లేదని, పొత్తులతో తమకు ఎలాంటి సంబంధం లేదని స్పష్టం చేశారు. సీమాంధ్ర రాజకీయ పంచాయితీల్లోకి తమను లాగొద్దని విజ్ఞప్తి చేశారు. రాయలసీమ నుంచి దశాబ్దాల క్రితమే వచ్చి ఇక్కడే స్థిరపడ్డామని, తెలంగాణలో మమేకమయ్యామని పేర్కొన్నారు. పదేండ్లుగా కొట్లాటలు, విద్వేషాలకు తావు లేకుండా ఎంతో ప్రశాంతంగా, కలిసి మెలిసి జీవిస్తున్నామనిచెప్పారు. ఇక్కడి ప్రజలతో సమానంగా ప్రభుత్వం తమకు సంక్షేమ ఫలాలను అందిస్తున్నదని తెలిపారు. గ్రేటర్ రాయలసీమ కల్చరల్ అండ్ వెల్ఫేర్ భవనానికి స్థలం కేటాయించాలని కోరారు. సమావేశంలో అసోసియేషన్ ప్రధాన కార్యదర్శి రాఘవ్, బద్రీనాథ్, నిరంజన్ దేశాయ్, చంద్రశేఖర్‌రెడ్డి, కులేశ్వర్‌రెడ్డి, రాజేశ్, రాజశేఖర్‌రెడ్డి, రామకృష్ణారెడ్డి, వేణుగోపాలస్వామి, సుబ్బారెడ్డి, వెంకటస్వామి, సురేందర్‌రెడ్డి తదితరులు పాల్గొన్నారు.

## మూడోసారీ బీఆర్‌ఎస్సే

మొదటిపేజీ తరువాయి...

కడతామని 36 శాతం మంది వెల్లడించారు. సర్వేలో పాల్గొన్నవారి ప్రకారం సీఎం రేసులో కేసీఆర్‌కు విపక్షనేతలు దరిదాపుల్లో కూడా లేకపోవడం విశేషం. ఈ నెల 30న అసెంబ్లీ ఎన్నికలు జరగనుండగా, డిసెంబర్ 3న ఎన్నికల ఫలితాలు వెల్లడికానున్న విషయం విధితమే. ఈ నేపథ్యంలో జీ న్యూస్–మెట్రిజ్, తెలుగు న్యూస్ ఒపీనియన్ పోల నిర్వహించింది. ఇందులో కాంగ్రెస్ పార్టీ 36 శాతం ఓట్లతో 27–33 సీట్లకు పరిమితం అవుతుందని, బీజేపీ 13 శాతం ఓట్లతో 5–8 సీట్లు, ఎంఐఎం 4 శాతం ఓట్లతో 6–7 సీట్లు, ఇతరులు 4 శాతం ఓట్లతో 0–1 సీటు సాధిస్తారని వెల్లడైంది.


**దక్షిణ తెలంగాణ విద్యుత్ పంపిణీ సంస్థ - ఆపరేషన్ : సిద్దిపేట్ సర్కిల్**

**టెండరు ప్రకటన**

సిద్దిపేట్ సర్కిల్‌లో వివిధ ఎలక్ట్రికల్ & సివిల్ పనుల కొరకు టెండరు స్పెసిఫికేషన్ నం. T–06, T–20, T–25/2023–24 (పొడిగించబడినది) మరియు T–28 & T–29/23–24 (కొత్త) ఆఫ్ SE/OP/సిద్దిపేట్ కొరకు టెండరు ప్రకటన. బహిరంగ టెండర్ల కొరకు బిడ్ల అమ్మకం ప్రారంభం: 06–11–2023 మరియు ముగింపు 13–11–2023, 17.00గం. బిడ్ల దాఖలుకు ఆఖరి తేది: 14–11–2023, 14.00గం.కు మరియు తెరుచుట: 14–11–2023, 16.00గం.కు. టెండరు వివరాలను **www.tssouthernpower.com**లో చూడవచ్చును. ఫోన్: 7382943946.

సం/- **సూపరింటెండింగ్ ఇంజినీర్, ఆపరేషన్ సర్కిల్: సిద్దిపేట్**, TSSPDCL

**DIPR RO.No. 8234-PP/CL/ADVT/1/2023-24, Dt: 04-11-2023**


## మహిళా రిజర్వేషన్లపై కేంద్రం కుట్ర

- చట్టం ఆమోదం తర్వాత అమలు వాయిదా ఏంది?
- 2024 ఎన్నికల్లోనే మహిళా రిజర్వేషన్లు అమలు చేయాలి
- ఇందుకోసం భారత్ జాగృతి న్యాయపోరాటం
- న్యాయనిపుణుల సలహాతో సుప్రీం కేసుల్లో ఇంప్లీడ్
- బీఆర్‌ఎస్ ఎమ్మెల్సీ కల్వకుంట్ల కవిత వెల్లడి



హైదరాబాద్, నవంబర్ 5 (నమస్తే తెలంగాణ): చట్టసభల్లో మహిళా రిజర్వేషన్లను వెంటనే అమలు చేయాలని కేంద్ర ప్రభుత్వాన్ని బీఆర్‌ఎస్ ఎమ్మెల్సీ కల్వకుంట్ల కవిత డిమాండ్ చేశారు. 2024 లోక్‌సభ ఎన్నికల్లోనే ఈ రిజర్వేషన్లను అమలుచేయాలని కోరారు. రిజర్వేషన్లు ఇచ్చినట్టే ఇచ్చి సుదీర్ఘకాలం వాయిదా వేయటం వెనుక కేంద్రంలోని బీజేపీ సర్కారు కుట్ర దాగి ఉన్నదని ఆక్షేపించారు. మహిళా రిజర్వేషన్లను తక్షణం అమలుచేసేలా కేంద్రంపై ఒత్తిడి తెచ్చేందుకు మరో పోరాటం చేస్తామని ఆదివారం ఓ ప్రకటనలో పేర్కొన్నారు. ఇందుకోసం భారత్ జాగృతి తరఫున న్యాయపోరాటం చేసేందుకు న్యాయ నిపుణులతో చర్చిస్తున్నామని తెలిపారు. న్యాయ నిపుణుల సలహా మేరకు సుప్రీంకోర్టులో ఈ అంశంపై పెండింగ్‌లో ఉన్న పిటిషన్‌లో ఇంప్లీడ్ అవుతామని చెప్పారు. మహిళా రిజర్వేషన్ల కోసం ఢిల్లీలో తాము చేసిన పోరాటానికి దిగి వచ్చిన కేంద్రం, పార్లమెంటులో బిల్లును పాస్ చేసిందని చెప్పారు. చట్టం ఆమోదం పొందిన తర్వాత దాని అమలును వాయిదా వేయటం ఏమిటని మండిపడ్డారు. కేంద్రం ఇప్పటికైనా స్పందించి మహిళా రిజర్వేషన్లను వెంటనే అమలు చేయాలని డిమాండ్ చేశారు. ఇప్పటికే ఈ విషయంపై పలు పార్టీలు, సంస్థలు సుప్రీంకోర్టును ఆశ్రయించాయని చెప్పారు. ఆ పిటిషన్లపై సుప్రీంకోర్టు విచారణ జరుపుతున్నదని, వాటిల్లో భారత్ జాగృతి తరఫున తాము ఇంప్లీడ్ అవుతామని వివరించారు.





